# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.26.07.2025.

## శక్తి మరియు ఈగల్ టీం బృందాలతో సమీక్షా సమావేశం నిర్వహించిన అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారు.

నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు ఈ రోజు పోలీసు కమిషనర్ వారి కార్యలయం నందు అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్ గారు, మహిళా పోలీసు స్టేషన్ ఎ.సి.పి. శ్రీ టి.దైవ ప్రసాద్ గార్ల ఆద్వర్యంలో ఎన్.టి.ఆర్. పోలీసు కమిషనరేట్ పరిదిలోని శక్తి టీం మరియు ఈగల్ టీం బృంధాలతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామాలలో, ప్రదేశాలలో, ప్రతి కళాశాల, స్కూల్ లలో మహిళలకు మరియు పిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్ ఎ విధంగా చేసుకోవాలి, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంటే ఏంటి, సోషల్ మీడియా ద్వారా జరిగే నేరాల గురించి, శక్తి యాప్ వలన ఉపయోగాల గురించి ఎ విధంగా అవగాహన కల్పించాలి మరియు వారు చేయవలసిన విధుల గురించి కూలకషంగా చర్చించడం జరిగింది.

ఈ సందర్భంగా అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి. సరిత ఐ.పి.ఎస్. గారు మాట్లాడుతూ..... ఎన్.టి.ఆర్.జిల్లానందు శాంతి భద్రతలు పరిరక్షణ చర్యలలో భాగంగా, సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేసే వారిని గుర్తించే దిశగా ప్రజలకు మేమున్నాము అనే భరోసా ఇచ్చేందుకు ఈ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ మహిళల గురించి విధులు చేసే అవకాశం రావడం ఒక అదృష్టం గా బావించాలని, మహిళల విషయంలో అవగాన కల్పించడం అనేది ఆకాశమే హద్దుగా చేసుకుని కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. స్వచ్చందంగా మేము ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో భాధ్యత తీసుకుని విధులు నిర్వహించాలని, మీ ఏరియాలలోని హాట్ స్పాట్ లను ఎప్పటికప్పుడు పరిశీలించాలని తెలియజేశారు. శక్తి యాప్ అనేది అక్రమార్కుల పాలిట ఆయుధంగా మారుతుందని, మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలకు యువతులకు శక్తి యాప్ వలన ఉపయోగాల గురించి మరియు సోషల్ మీడియా మరియు

సైబర్ ద్వారా జరిగే నేరాల గురించి, చిన్నపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంటే ఏంటి అనే విషయాల  గురించి మరియు నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు POCSO యాక్ట్ గురించి, డైయల్ 112 మరియు దిశ యాప్ వలన కలిగే ఉపయోగాలు గురించి ఎల్.హెచ్.ఎమ్.యస్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం మొదలగు అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు.

★★★